'నా మట్టి-నా దేశం'

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం కందులాపురం గ్రామ పంచాయతీలో సోమవారం సర్పంచ్ బత్తుల. రజిని ఆధ్వర్యంలో నామట్టి - నాదేశం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బత్తుల. రజని మాట్లాడుతూ ప్రజలంతా పాలు పంచుకుని ఒకే భారతం-శ్రేష్ఠ భారతం ఆదర్శాన్ని దేశం నలుమూలల నుంచి సేకరించిన మట్టితో రూపొందించిన వాటిక సాకారం చేయగలదని ఎక్స్ పోస్ట్ ద్వారా ప్రధాన నరేంద్ర మోది నా మట్టి - నా దేశం కార్యక్రమం ప్రవేశపెట్టారని తెలిపారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి మేళ తాళాలతో గ్రామంలో ఇంటింటికీ తిరిగి మట్టి, బియ్యం సేకరించారు. ఈ కార్యక్రమంలో కందులా పురం పంచాయతీలోని మూడు సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది, వలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ప్రకాశం జిల్లా

జడ్పీ చైర్ పర్సన్‌కు శుభాకాంక్షలు తెలిపిన దద్దాల

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : ఒంగోలు పట్టణం లోని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మూడోవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సోమవారం ఒంగోలు పట్టణంలోని జిల్లా పరిషత్ ఆఫీసు నందు రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా కనిగిరి నియోజకవర్గ పరిధిలోని ఉన్న హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ, కనిగిరి జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి పాల్గొని బూచేపల్లి వెంకాయమ్మ చేత, వారి కుమారుడు దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి చేత కేక్ కటింగ్ నిర్వహించి వారికి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

పంట నమోదు - పంటల పరిశీలన

విశాలాంధ్ర-బేస్తవారిపేట : మండలంలోని కోనపల్లి గ్రామ ఆర్బీకే పరిధిలో ఈ-పంట నమోదు చేసిన రైతుల పొలాలను గిద్దలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి.బాలాజీ నాయక్, మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ లు సోమవారం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఏడీఏ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ఈ-పంట నమోదు, ఈకేవైసీ నమోదు కార్యక్రమం ఈ నెల 30లోపు చేయించుకోవాలని తెలిపారు. పంట నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయన్నారు. ఏఓ మాట్లాడుతూ రైతులు ఈకేవైసీ చేయించుకునే సమయంలో గ్రామ వ్యవసాయ సహాయకుని వద్దకు వెళ్లి వారు సాగు చేసిన పంటల వివరాలు, విస్తీర్ణం, నీటి వసతి వివరాలు తెలుసుకొన్న తర్వాతనే బయోమెట్రిక్ విధానంలో ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వీఏఏలు, వీఆర్వో, వీఎస్ఏలు పాల్గొన్నారు.

విజేతలైన విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-ముండ్లమూరు : పలు ఆటలు పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఎల్ మాధవి లత అభినందనలు తెలిపారు. ముండ్లమూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఇటీవల దర్శి నియోజకవర్గ స్థాయిలో ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ చాటడం అభినందనీయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయన్నారు. ఆ దిశగా విద్యార్థులు అడుగులు వేయాలన్నారు. హిందీ బందు శివరామ కోటేశ్వరరావు సౌజన్యతో ఏర్పాటు చేసిన మేరీ మిట్టి మేరా దేశ్ అనే కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ జి భావన్నారాయణ, షేక్ హజరత్ అలీ, చక్రపాణి, నరసింహారావు, ఆర్ శ్రీనివాసరావు, ఏడుకొండలు, సుభాషిని, శ్రీదేవి, భారతి, సత్యనారాయణ పాల్గొన్నారు.

మేము సైతం చంద్రబాబుతో

విశాలాంధ్ర-వెలిగండ్ల : మేము సైతం చంద్రబాబు నాయుడుతోనే ఉంటామని వెలిగండ్ల మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని వెలిగండ్ల 50వ బూతు నందు మేము సైతం చంద్రబాబు నాయుడు తోనే ఉంటామని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుని అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం బాధాకరమని ఎటువంటి తప్పు చేయని చంద్రబాబు నాయుడు పై నిందల మోపి రాజకీయ కక్ష తీర్చుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఈ కుటిల ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రజలు తిప్పికొడతారని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యద్దనపూడి సాల్మన్ రాజ్, క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్యాప్టో ధర్నాకు తరలిన సీయస్‌పురం ఏపీటీఎఫ్ నాయకులు

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీపీఎస్ మరియు ప్రతిపాదిత జి.పి.యస్‌లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్యాప్టో ఆధ్వర్యంలో ఒంగోలులో జరిగిన ధర్నాలో ఏపీటీఎఫ్ సిఎస్ పురం మండల శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి షేక్ నాయబ్ రసూల్ నాయకత్వంలో నాయకులు పాల్గొని విజయవంతం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సియస్‌పురం నాయకులు డి సుబ్బరాయుడు, జీ రామకృష్ణ, కే చెన్నయ్య, జీ లక్ష్మణ కుమార్, జీ శ్రీహరి పాల్గొన్నారు.

23 వినతులు

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినానికి 23 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో తోట అజయకుమార్ తెలిపారు. పొదిలి మండలం నుంచి రెండు అర్జీలు, వెలిగండ్ల ఒక అర్జీ, పామూరు రెండు అర్జీలు, మర్రిపూడి నాలుగో అర్జీలు, కొన కలమెట్ల నాలుగో అర్జీలు, హనుమంతుని మూడు అర్జీలు, సి ఎస్ పురం నాలుగు, కనిగిరి మూడు వినతలు వచ్చినట్లు తెలిపారు.

'స్పందన' అర్జీలపై దృష్టి పెట్టి పరిష్కరించాలి

కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : స్పందనలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని స్పందన హాలులో "డయల్ యువర్ కలెక్టర్", "స్పందవ" కార్యక్రమాలలో ప్రజల నుంచి ఆయన ఫిర్యాదులు, విజ్ఞప్తులను స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు స్పందన కార్యక్రమంలో 332 అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. పిటిషన్లు రీఓపెన్ కాకుండా చూడాలని ఆయన చెప్పారు. స్పందనలో వచ్చిన ప్రతి ఆర్జీని కచ్చితంగా పరిష్కరిం చేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని ఆయన అన్నారు. ప్రజలు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. సమస్యను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించాలన్నారు. స్పందన కార్యక్రమంలో వచ్చిన అర్జీలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముందుగా డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజలు ఫోన్లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా, మండల స్థాయి అధికారులను ఆదేశించారు. వీటిపై అప్పటికప్పుడే సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. కంభం మండలం తురిమెళ్ల గ్రామం నుంచి కె.రామ్ ప్రసాద్ ఫోన్ చేశారు. తమ గ్రామంలోని చెరువు నిండి, పక్కనే ఉన్న 60 ఎకరాల పంట పొలాలు మునిగి పోతున్నాయని.. కలెక్టర్ దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ సమస్యను వెంటనే పరిష్కంచే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కనిగిరి మండలం, పునుగోడు గ్రామం నుంచి ఎం.సుబ్బారెడ్డి ఫోన్ చేశారు. 272 సర్వే నెంబర్‌లో పొజిషన్లో ఎవరున్నారో వివరాలు ఇప్పించవలసినదిగా కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయాన్ని పరిశీలించి పరిష్కరించాలని కనిగిరి మండల తహసీల్దార్ ను ఆయన ఆదేశించారు. కొమరోలు మండలం నల్లగుంట్ల గ్రామం నుంచి వై. రమణారెడ్డి ఫోన్ చేశారు. తమ గ్రామంలో గేదెలకు అనారోగ్యం కలిగినా సచివాలయంలోని వెటర్నరీ అసిస్టెంట్ స్పందించడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ స్పందిస్తూ ఈ విషయంపై సమగ్ర విచారణ చేసి సమస్యను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కనిగిరి మండలం, తుమ్మగుంట గ్రామం నుంచి వి.శివకృష్ణ ఫోన్ చేశారు. సర్వే నెంబర్.. 2473 లోని తమ భూమి వేరే పేరు మీద ఆన్లైన్ ఎక్కించారని, ప్రస్తుతం ఈ కేసు కోర్టులో ఉందని, తమకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ, ఈకేసును పరిశీలించాలని కనిగిరి మండల తహశీల్దారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. శ్రీమతి కె. శ్రీలత, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఉమాదేవి పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

ఎస్పీ మల్లిక గర్గ్

విశాలాంధ్ర-ఒంగోలు : ప్రజా సమస్యల పరిష్కారం కొరకు సోమవారం జిల్లా ఎస్పీ మల్లిక గార్గ్ పోలీస్ స్పందన' కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు వారి యొక్క వ్రాతపూర్వక అర్జీలను జిల్లా ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వాటిని క్షుణ్ణంగా పరిశీలించి వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఆయా ఫిర్యాదులపై సంబంధిత పోలీస్ స్టేషన్ల పరిధిలోని అధికారులతో ఎస్పీ మాట్లాడి అందిన ప్రతి ఫిర్యాదుపై వెంటనే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని, భాధితులకు త్వరితగతిన న్యాయం చేయాలని ఎస్పీ ఆదేశించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఇలా ఉన్నాయి. తాము మీషో అనే పేరుతో ఆన్లైన్ షాపింగ్ సైట్‌లో తరచూ బట్టలు కొనుగోలు చేస్తుండగా ఒకరోజు మీషో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ అనే పేరుతో రూ.12,50,000 ప్రైజ్ మనీ గెలుచుకున్నట్లు లెటర్ రాగా దానిలో ఉన్న ప్రకారం రిజిస్ట్రేషన్ చార్జీలు, సెంట్రల్ గవర్నమెంట్ చార్జీలు కింద 50 వేల రూపాయలు మీషో అనే పేరు వచ్చిన ఫోన్ పే నెంబర్‌కు పంపించడం జరిగిందని, మరలా వారు ఫోన్ చేసి మీ ప్రైజ్ మనీ డబుల్ అయ్యిందని, కానీ అది హాంకాంగ్ కరెన్సీ బాత్‌లలో ఉందని, మన దేశపు కరెన్సీలో రూ.2,69,28,000 ఉంటుందశ్రీవష్త్రశ్రీఎఱ. స్పందన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డి.ఎస్. బి డి.ఎస్.పి బి.మరియాదాసు, ఒంగోలు డిఎస్పీ నారాయణస్వామి రెడ్డి, ఒంగోలు ట్రాఫిక్ డిఎస్పీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వేతనాలు పెంచాలి

ఏఐటీయూసీ డిమాండ్

విశాలాంధ్ర-మార్కాపురం : చాలీచాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్న అంగన్‌వాడీ వర్కర్లకు వేతనాలను తక్షణమే పెంచాలని లేనిచో మరింత పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏఐటీయూసి జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ విజయవాడకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు, ఎక్కడికక్కడ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఇందుకు నిరసనగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలో ప్రదర్శన జరిగింది. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాశిం మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని పదేపదే చెప్పిన జగన్ అధికారం చేపట్టిన తరువాత ఏ మాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో ఎన్నడూ లేని విధంగాఅంగన్‌వాడీలకు ప్రభుత్వం వివిధ సర్వేల పేరుతో పనిభారాన్ని పెంచుకుంటూ పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని అంగన్‌వాడీ సమస్యలు పరిష్కరించాలని జిల్లా కార్యదర్శి ఎస్‌కె కాశిం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

చంద్రబాబు నిజాయితీ పాలనకు సంకెళ్లా..?

- రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్న జగన్
- వైసీపీ కుట్రలను ప్రజలు తరిమికొట్టాలి
- మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-కనిగిరి : చంద్రబాబు నాయుడు తెలుగు రాష్ట్రాలకు నిజాయితీ, పారదర్శకమైన పాలన అందించిన చంద్రబాబు నాయుడుకు అక్రమ కేసులో ఇరికించి అరెస్టు చేసి సంకెళ్లు వేసి జైలుకు పంపటం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దుర్మార్గానికి పరాకాష్ట అని మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరాధార ఆరోపణలతో ఏ తప్పు చేయకపోయినా రాజకీయ కక్షతో చంద్రబాబును అక్రమ అరెస్టు చేయించి జైలుకు పంపడాన్ని వ్యతిరేకిస్తూ నిజాయితీకి సంకెళ్లా అంటూ చేతులుకు బేడీలు కట్టుకుని టీడీపీ నాయకులు వినూత్న నిరసన చేశారు. కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో సోమవారం ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో సామూహిక రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. 13వ రోజు పీసీపల్లి మండల టీడీపీ నాయకులు రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఉగ్ర మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం గద్దెనెక్కాక ప్రశ్నిస్తే దాడులు చేయడం, పోలీసులను అడ్డు పెట్టుకుని అరెస్టు చేయడం పరిపాటిగా మారిందని ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. అంబేద్కర్ రాజ్యాంగం బదులు రాజారెడ్డి రాజ్యాంగాన్ని ఆంధ్రప్రదేశ్ లో అమలు చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబుకు ఇబ్బంది కలిగింది కదా అని మిన్నకుండిపోతే భవిష్యత్తులో అందరి పరిస్థితి కూడా ఇలాగే అవుతుందని అన్నారు. అందుకే పరిస్థి ఒక్కరూ చంద్రబాబుకు మద్దతుగా 92612 92612 నంబర్ ఫోన్ చేయాలని కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు వేమూరి రామయ్య అధ్యక్షతన జరిగిన ఈ నిరసనదీక్షలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుంటగాని జోసెఫ్, గోపిరెడ్డి నరసింహారెడ్డి, వీరపనేని పెద్దన్న, ములకా నాగేశ్వరరావు, ఏనుగంటి శ్రీను, పల్లా మల్లికార్జున, ముప్పవరపు మాచర్ల, గోగడ రత్తయ్య, ముప్పురి మాల్యాద్రి, కరణం గంగయ్య, చిన్నపాటి అంజయ్య, మోతుకూరి భీమయ్య, జంపని రమణారెడ్డి, నగోతు శ్రీనివాసులు, పెద్దిరెడ్డి కృష్ణారెడ్డి, మడతల కృష్ణారెడ్డి, చిన యోగయ్య, పుల్లారెడ్డి, నెలకుర్తి అంకయ్య పాల్గొన్నారు.

బాలినేనికి ఆతిథ్యం ఇచ్చిన దారపనేని

విశాలాంధ్ర-పామూరు : ప్రకాశం జిల్లా వైసీపీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి, ఒంగోలు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాసులు రెడ్డి కి సోమవారం విజయవాడలోని తన స్వగృహంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ విందు ఏర్పాటు చేశారు. బాలినేనికి దారపనేని, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య, కనిగిరి ప్రాంతం వారు దుశ్శాలతో సన్మానించి, పుష్పగుచ్చంతో ఘనంగా స్వాగతం పలికారు. వివిధ వ్యాపార కార్యకలాపాలపై నివాసముంటున్న కనిగిరి ప్రాంతం వారందరినీ బాలినేనితో గెట్ టు గెదర్ కార్యక్రమం దారపనేని చంద్రశేఖర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి నారాయణ, నూతంగి నరసింహారావు, లక్ష్మీ నారాయణ, చెనికల చిన్న మాల కొండయ్య, చెనికల నాగేశ్వ రరావు, మానం మల్లికార్జునరావు, బొడ్డు సుధాకర్, ఒంగోలు మాజీ ఏఎంసీ చైర్మన్ అయినా బత్తిన ఘనస్యం, ప్రముఖ న్యాయ వాది వినుకోట శ్రీనివాసరావు, తెల్లప్రోలు కాశయ్య స్వామి, జి వెంకటేశ్వర్లు, నారాయణ, షాజహాన్, కాపు సంఘం నాయకులు వరద నాగేశ్వరరావు పాల్గొన్నారు.

.ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

విశాలాంధ్ర-దర్శి : స్థానిక భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ దీన్ దయాల్ ఉపాధ్యాయ పూర్వం జనసంఘ వ్యవస్థాపకుడు అని ఏకాతాత్మత మానవత వాదమని ఏకకాల సమగ్ర కార్యక్రమాన్ని సూచించే మానవత వాద మని అనే రాజకీయ తత్వాన్ని రూపొందించారు అని అన్నారు. భారతీయ జనతా పార్టీ దరిశి అసెంబ్లీ కన్వీనర్ మాడపాకుల శ్రీనివాసులు జిల్లా ఉపాధ్యక్షుడు తిండి నారా యణరెడ్డి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఉన్నం శ్రీనివా సులు కనితి నాగభూషమాచారి సుబ్బారెడ్డి అనిల్ వంకదారి కుమార్ పట్టణ అధ్యక్షుడు గురువర్ధనరావు పాల్గొన్నారు.

వినాయకుడి లడ్డూ రూ.లక్ష

విశాలాంధ్ర-పెద్దారవీడు : మండలంలోని ప్రగళ్ళపాడు గ్రామంలో శ్రీ శ్రీ వినాయక చవితి పండగ సందర్భంగా లడ్డు పాట నిర్వ హించడం జరిగింది. ఈ పాటలో గ్రామ ప్రజలు దేవుడు ప్రసాదం కోసం భారీగా పోటీపడ్డారు. పోటీలో గుమ్మ యర్రయ్య రూ.1,0,1000 రూపాయికి దేవుడి ప్రసాదం దక్కించుకున్నారు. కమిటీ సభ్యులు యర్రయ్యను అభినందించారు.

'క్విస్'లో ఘనంగా ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ఒంగోలు : స్థానిక క్విస్ కాలేజీ అఫ్ ఫార్మసీ నందు అంతర్ జాతీయ ఫార్మసిస్ట్ దినోత్సవ వేడుకలు ఘనముగా నిర్వహించినట్లు ఫౌండర్ చైర్మన్ డాక్టర్ సూర్య కళ్యాణ్ చక్రవర్తి ,వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ గాయత్రీ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దక్షిణా మూర్తి తెలియజేశారు. అనంతరం ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవం అంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరూ ఫార్మాసిస్టులకు వారి ప్రోత్సా హాలకు, ప్రతి ఒక్కరి జీవితంలో వారి ప్రతిభావంతమైన పాత్రకు ధన్యవాదాలు తెలుపుదాంఅని కొనియాడారు. కార్యక్రమములో భాగముగా ముఖ్య అతిధిగా కళాశాల పూర్వ విద్యార్థిని అయ్యేనటువంటి ఎస్ లక్ష్మి ప్రశాంతి, సీనియర్ సెఫ్టీ రైటర్, ల్యాబ్ కార్ప్ డ్రగ్ డెవలప్మెంట్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్‌లో వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ముందుగా క్విస్ కాలేజీ అఫ్ ఫార్మసీ నందు విద్యను అభ్యసించినందుకు, విద్య బోధించిన బోధకులకు ధన్యవాదములు తెలియజేసారు. ఫార్మసీ విద్యను అభ్యసించి నందుకు చాల గర్వంగా భావిస్తున్నాను, ఒక ఫార్మాసిస్టు ఎప్పుడూ రెండో వైద్యుడిగా పరిగణించబడతాడు. అతను రోగులకు కావాల్సిన మందులను, ఏ రోగికి ఎంత మోతాదులో మెడిసిన్ కావాలో నిర్ధారిస్తాడు. అంతేకాదు వాటి వల్ల ప్రయోజనాలు కలిగేలా చేస్తాడు. దుష్ప్రభావాలు కలగకుండా మార్గనిర్దేశాలు చేస్తాడు. క్లినికల్ ఫలితాలను మెరుగు పరచడానికి మెడిసిన్స్ వాటి వాడే పద్ధతిని సురక్షితమైన వాడకాన్ని కూడా ప్రోత్సహిస్తాడు. అందుకే ప్రపంచ ఫార్మాసిస్టు (ఔషధ తయారీదారుడు) దినోత్సవం రోజున ఫార్మాసిస్టులకు ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోతుంది. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ధాక్షినామూర్తి మాట్లాడుతూ ఫార్మసీ ఆరోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తుంది." అనే థీమ్‌తో ఈ కార్యక్రమములో అధ్యాపకులు, బీ ఫార్మసీ , ఫార్మా.డి విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు రంగోలి, వ్యాసరచన, చిత్రలేఖనం, వీడియో గ్యాలరీ మరియు దేశభక్తి గీతాలు, నిర్వహించారు.ప్రతిభ కనబరిచిన వారికి మొదట , రెండవ బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమాన్ని కోర్డినేటర్ ధనమూర్తి పర్యవేక్షించారు.

అగ్రహారం పంచాయతీలో నిధులు లేవంటున్న అధికారులు

- నిరుపయోగంగా అగ్రహారం వాటర్ ప్లాంట్
- ప్రజా సమస్యలు గాలికి వదిలేసిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర-పొన్నలూరు : మండలంలోని కె.అగ్రహారం పంచాయతీలో జనసేన పార్టీ నాయకులు పర్యటించి ప్రజా సమస్యలు తెలుసు కోవడం జరిగింది. ముఖ్యంగా వాటర్ ప్లాంట్ మూసి వేయడం వల్ల తాగునీటి సమస్య ప్రజలకు చాలా ఇబ్బందికరంగా మారింది, ఇక్కడ వాటర్ ప్లాంట్ నిరుపయోగంగా ఉంది. రోడ్లకు ఇరువైపులా సైడ్ కాలువలు లేకపోవడం వల్ల ప్రజలకు మరియు విద్యార్థులకు డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు వ్యాపిస్తు ఉన్నాయి. స్కూలుకి నాలుగు వైపులా డ్రైనేజీ సమస్య విపరీతంగా ఉంది, పంచాయతీ కార్యా లయంకి ఎదురుగా నీరు నిల్వ ఉండి చిన్నపాటి చెరువులాగా ఉంది. చిన్నపాటి వర్షం కురిసిన, అదేవిధంగా ఇంట్లో నుండి వచ్చే నీరు రోడ్లమీద నిల్వ ఉంటుంది, ఇప్పటివరకు బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లలేదు, 8వ వార్డులో విద్యుత్ స్తంభాలు లేవు, విద్యుత్ స్తంభాలకు బల్బులు లేవు, పూడికతీత జరగలేదు, నిరుపయోగంగా చెత్త బండ్లు ఉన్నాయి, చెత్త తీసేటువంటి క్లాపు మిత్ర గాడ్ స్లిప్పర్స్‌కు నెలలు తరబడి జీతాలు చెల్లించలేదు. అగ్రహారం పంచాయతీలో ఉన్నటువంటి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పొన్నలూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కనపర్తి మనోజ్ కుమార్ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చౌదూరి ఖాదర్ బాషా (ప్రధాన కార్యదర్శి), షేక్ మహబూబ్ బాషా (ప్రధాన కార్యదర్శి), సుంకేశ్వరం శ్రీను (కార్యదర్శి), ద్రోణాదుల శివకిషోర్ (కార్యదర్శి), మాల్యాద్రి, నరసింహ, శ్రీనివాసులు, మోహన్, రమేష్ పాల్గొన్నారు.

30 శాతం రాయితీతో చేనేత వస్త్రాలు

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్ (ఆప్కో) నెలవారీ పొదుపు చేసుకొని వివిధ రకాలైన చేనేత వస్త్రాలను 30 శాతం రాయితీతో వినియోగదారులు కొనుగోలు చేసుకొనేలా ప్రత్యేక పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు జిల్లా చేనేత మరియు జౌళి శాఖ సహాయ సంచాలకులు బి.ఉదయ కుమార్ తెలిపారు. ఈ పథకంలో వినియోగదారులు 11 నెలలపాటు వాయిదాలు చెల్లిస్తే 12వ నెల వాయిదాను ఆప్కో ఉచితంగా చెల్లిస్తుందని వివరించారు. నెలవారీ 'కనీస వాయిదా మొత్తం రూ.500 నుంచి మొదలవుతుందని చెప్పారు. ఉదాహరణకు వినియోగదారులు ఒక నెలకు వెయ్యి రూపాయలు చొప్పున 11 నెలల కాలానికి రూ.11,000లు చెల్లిస్తే 12వ నెల వాయిదా వెయ్యి రూపాయలను ఆప్కో ఉచితంగా చెల్లిస్తుందని అన్నారు. ఈ విధంగా 12 నెలల వాయిదాల మొత్తం రూ.12,000లు అవుతుందని తెలిపారు. ఇలా 12 నెలల వాయిదాలు పూర్తి అయిన తరువాత వినియోగదారులు రూ.17,100లు విలువగల కాటన్ చీరలు, సిల్క్ చీరలు, ధోతీలు, లుంగీలు, దుప్పట్లు, టవల్స్, షర్టింగ్, డ్రసెమెటీ రియల్స్ తదితర చేనేత వస్త్రాలను కొనుగోలు చేయవచ్చని చెప్పారు. ఒంగోలు ఆప్కో షోరూము మేనేజర్ వి.సురేంద్ర (సెల్ నెంబర్ 1 9985123250) సంప్రదించాలన్నారు.

In the Court of the VIIth Addl District Judge Court, Ongole

EP No. 627/ 2021
IN
ARBITRATION CASE NO : 124 / 2019

M/s. Shriram City Union Finance Ltd., Ongole Rep.by its G.P.A. Holder P. Sreenu Basha, S/o. Khasim Khan, aged about 47 years, R/o.Ongole... **D.Hr./Claimant**

Vs

Shaik Abdul Khayyum & 2 Others.... **J.Drs./Respondents**

వేలం ప్రకటన

ఈ దిగువ తెలుపబడిన షెడ్యూలు దాఖలా స్థిరాస్థి పై **E.P.** నంబరు నందు **తేది :12-10-2023** న ఉ॥10.30 ని॥లకు పై కోర్టు నందు వేలం వేయబడును. కావున స్థిరాస్థిని వేలంలో పాల్గొనదలచిన వారు పై కోర్టునందు **12-10-2023** న హాజరై పాడుకొనవచ్చు.

స్థిరాస్థి షెడ్యూలు : Prakasam District - Ongole Sub District, Ongole Municipality, Ongole Town, Bilal Nagar, Ongole Rural Village Accounts, Survery No. 117, Plot No. 35, Door No. 2-392(2), S.C.No. 4353606024466 with Assesment No. 1035019940, measuring East to West 19.8ft., North to South 44 ft total extent of 864 sq.ft or 96 sq.yards or 80.64 sq.mts., or 12 gadies in that 616 sq.ft Sheet roofed House, with doors, doors frames, windows, almarahs, electrical meters, fixtures, fittings, with all accessories, **Bounded on: East:** Property gifted to Shaik Quddus20 ft wide Road, **West** : Plot No. 32 site, **North:** 20ft wide road, **South:** Plot No.36 site

DHR VALUE : 10,00,000/-
AMINA VALUIE: 10,00,000/-
HEARING DATE : 12-10-2023
FURTHER HEARING : 19-10-2023

పసుమర్తి శ్రీధర్, అడ్వకేట్, ఒంగోలు.

మంత్రి సొంత నిధులతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తన సొంత నిధులతో దోర్నాల మేజర్ పంచాయితీలో పలు గ్రామాలలో పారిశుద్ధ్య పనులను సోమవారం ప్రారంభించారు. దోర్నాల మేజర్ పంచాయితీలో చెత్త పెరుకొనిపోయి సైడ్ కాలువలు పూడిపోయి దోమలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో, ఈ సమస్యను గ్రామ సర్పంచ్ చిత్తూరి హారిక, ఉప సర్పంచ్ రసూల్ గ్రామ వైసీపీ నాయకులు రాష్ట్ర పురపాలక మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యపై స్పందించిన మంత్రి సురేష్ తన సొంత నిధులతో జేసిబి పెట్టించి దోర్నాలలో పెరుకొపోయిన చెత్తను, పూడుకోపోయిన సైడ్ కాలువలను శుభ్రం చేసే పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ చిత్తూరి హారిక, ఉప సర్పంచ్ రసూల్, పంచాయతీ కార్యదర్శి మోహన్‌రావులు దగ్గరుండి పర్యవేక్షణ చేస్తున్నారు.

విద్యార్థులకు అభినందనలు

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఇగ్నైట్ యంగ్ మైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23 శనివారం నాడు మార్కాపురం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు జిల్లా స్థాయి వ్యాసరచన, క్విజ్ మరియు ఫోక్ డ్యాన్స్ పోటీలు నిర్వహించడం జరిగినది. పోటీలలో పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సి హెచ్ గాయత్రి (పదవ తరగతి) మరియు షేక్ మాజ్ (తొమ్మిదవ తరగతి) సభ్యులుగ గల క్విజ్ బృందం జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి సాధించినది. విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్‌తో పాటు 5000 నగదు బహుమతిని సంస్థవారు అందించారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగ బహుమతిని అందుకున్నారు. విద్యార్థులతో పాటు కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయులు కె.కిరణ్ కుమార్ మరియు యోగ బోధకులు ఎం.చందు, పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్‌వి నారాయణరెడ్డి విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం పాఠశాల ప్రార్థన సమావేశంలో ప్రశంస పత్రాలు, మెడల్స్, మెమెంటో, ఒక్కొక్కరికీ 2500లు విద్యా ర్థుల సమక్షంలో అందజేశారు. వ్యాస రచన, జానపద నృత్యాలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు.

బ్రాహ్మణులకు పట్టు వస్త్రాలు పంపిణీ

జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : దద్దాల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ హనుమంతునిపాడు మండల జడ్పీటీసీ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ చిన్న కుమార్తె దద్దాల నిషిత జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తన సొంత నిధులతో కనిగిరి నియోజకవర్గంలోని ఉన్న 100 మంది బ్రాహ్మణులకు తన కుమార్తెల చేతుల మీదుగా పట్టు వస్త్రాలు పంపిణీ చేశారు. వేద పండితులందరూ కలసి దద్దాల కుటుంబానికి ఆశీర్వచనాలు ఇచ్చి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు రాజకీయలలో ఉన్నత పదవులను భగ వంతుడు ప్రసాదించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గొబ్బిళ్ళ శ్రీనివాసులు, ధూళిపాళ్ల మల్లికార్జున పాల్గొన్నారు.

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

విశాలాంధ్ర-సీఎస్‌పురం : పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి భారతీయ జనతా పార్టీ బీజేపీ జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాశ్ నడ్డా బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి, జిల్లా బిజెపి అధ్యక్షులు పి.వి శివారెడ్డి, బిజెపి కనిగిరి నియోజకవర్గ కన్వీనర్ వెంకట రమణయ్య ఆదేశం మేరకు సీఎస్ పురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు ఇండ్ల వెంకట సత్యం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి ఘనమైన నివాళులర్పించడం జరిగింది. అధ్యక్షులు మాట్లాడుతూ ఏకాత్మత మానవతా వాద సిద్ధాంత కర్త, అంత్యోదయ స్ఫూర్తి ప్రధాత, భారతీయ జనతా పార్టీ సిద్ధాంత కర్త, పూర్వ జన్ సంఘ్ వ్యవస్థాపకులు, పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయులు వారి సేవలను స్మరించుకుంటూ వారికి ఘనమైన నివాళులర్పించడం జరిగింది.

పంచాయతీలను ఇంకా దోపిడీ చేస్తున్నారు..

కేంద్ర కమిటీకి ఫిర్యాదు చేస్తాం : వీరభద్రాచారి

విశాలాంధ్ర-ఒంగోలు టౌన్ : కేంద్రం గ్రామ పంచాయితీలకు నేరుగా తమ ఖాతాలకు జమ చేసిన నిధులను పి.ఎఫ్.ఎం.ఎస్ విధానం ద్వారా చేసిన పనులకు కార్యదర్శి ప్రమేయంతో బిల్లు తీసుకోవచ్చని ఉన్న మార్గదర్శకాలకు వ్యతిరేకంగా సర్పంచుల ప్రమేయం లేకుండానే అధికారుల ప్రమేయంతో కార్యదర్శులు నేరుగా నిధులు డ్రా చేస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను దారి మళ్లిస్తున్నారనీ సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి. వీర భద్రా చారి ఆరోపించారు. సోమవారం సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడారు.

కొత్త తీర్మానాలు..పాత కనెక్షన్లు

తమవన్నీ పాత కొళాయి కనెక్షన్లే అంటున్న లబ్ధిదారులు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో కొత్తగా జలజీవన్ మిషన్ కింద మంజూరైన నీటి కొళాయి కనెక్షన్లు పూర్తిగా బోగస్ పేర్లతో జాబితా తయారు చేసినట్లు తెలుస్తోంది. సదరు జాబితాలోని లబ్ధిదారులు ఇది వరకే తమకు కొళాయి కనెక్షన్ ఉందని, కొత్తగా తమకు మంజూరు చేసింది ఏమీ లేదని వాపోతున్నారు. ఆ మేరకు వారు సోమవారం పంచాయతీ కార్యాలయానికి నిరసన తెలియజేశారు. ఇక అర్హులైన పేదలు సైతం పంచాయతీ కార్యాలయానికి వచ్చి తమకు కొత్త కనెక్షన్ ఇవ్వాలని కోరడం గమనార్హం. మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో కొత్తగా 53 మందికి జలజీవన్ మిషన్ కింద కొళాయి కనెక్షన్లు ఇచ్చినట్లు చూపారు. వీరిలో డబుల్ ఎంట్రీలతో పాటు, ఇప్పటికే ఉన్న పాత కనెక్షన్లను కూడా కొత్తగా మంజూరు చేసినట్లు చూపారు. అర్హులైన వారికి లబ్ధి దక్కకుండా పోయింది. ఈ కొళాయి కనెక్షన్ల కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. ఆ నిధులను ఖర్చు పెట్టకుండా పక్కదారి పట్టించారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

గుట్టుగా తీర్మానం :

సహజంగా లబ్దిదారుల ఎంపికను పంచాయతీ సమావేశంలో తెలియజేసి తీర్మానిస్తారు. ఆ తర్వాత లబ్ధిదారులకు కొళాయిలు కేటాయిస్తున్నారు. అయితే ఇక్కడ జలజీవన్

మిషన్ కింద కొళాయిలు మంజూరైనట్లు పంచాయతీ జనరల్ బాడీ సమావేశంలో కూడా తెలియజేయలేదు. అయినప్పటికీ, పంచాయతీ అత్యవసర తీర్మానంలో ఆమోదించి జాబితాను ఆర్ డబ్ల్యూఎస్ అధికారులకు పంపించినట్లు తీర్మానం కాపీ బయటకు వచ్చింది. దీనిపై ఆ తీర్మానం కాపీ పంచాయతీ నుంచే వచ్చిందా..? అన్న అంశంపై ఆర్ డబ్ల్యూఎస్ మరో కొత్త వాదనను తెరపైకి తెచ్చారు. పంచాయతీ వర్క్స్ కమిటీ తీర్మానం ఇచ్చిందని ఆ మేరకు తాము కనెక్షన్ ఇచ్చినట్లు తెలిపారు. అయితే వర్క్స్ కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేశారనే దానిపై స్పష్టత లేదు. ఇక వర్క్స్ కమిటీని ఏర్పాటు చేసినా, వారు లబ్ధిదారుల ఎంపికను చేయకూడదు. అయితే పాముకు తేలుకు ఒకే మంత్రం అన్న తీరుగా కొంతమంది అధికారులు, సర్పంచుతో తీర్మానం చేసినట్లు చూపారు. సదరు ఉత్తుత్తి తీర్మానానే పంచాయతీ తీర్మానంగా, వర్క్స్ కమిటీ తీర్మానంగా రెండు రకాలుగా చూపుతున్నారు. దీంతో లబ్ధిదా రులకు కొళాయి కనెక్షన్లు ఇవ్వకుండానే బిల్లులు చేసుకున్నట్లు తెలుస్తోంది.

విస్తుపోతున్న లబ్ధిదారులు

తాజాగా బయటకు వచ్చిన లబ్దిదారుల జాబితాల్లో మూడొంతుల మందికి పైగా ఇప్పటికే కొళాయి కనెక్షన్లు ఉన్నాయి. వారు పంచాయతీ నిబంధనల ప్రకారం రుసుము చెల్లించి కొళాయి కనెక్షన్ తీసుకున్నారు. అయితే ప్రస్తుతం వారికి ఉచితంగా ఇచ్చినట్లు చూపడంతో ఇదెక్కడి చోద్యం అంటూ విస్తుపోతున్నారు. ఆ మేరకు సోమవారం పంచాయతీ కార్యాలయానికి వచ్చి పాలపక్షాన్ని నిలదీశారు.

తాము డబ్బులు చెల్లించి కొళాయి కనెక్షన్లు తీసుకుంటే ఇప్పుడు ఉచితంగా ఇచ్చారని ఎలా చూపుతారని ప్రశ్నించారు. దీనిపై పంచాయతీ జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేసి నిజాలు నిగ్గు తేల్చాలని కోరు తున్నారు. మరో వైపు ఇప్పటి వరకు కనెక్షన్లు లేని వారు కూడా సోమవారం పంచాయతీ వద్దకు వచ్చారు. తాము ఏళ్ల తరబడి కొళాయి కనెక్షన్ కోసం ఎదురు చూస్తున్నామని అనర్హుల పేర్లు తొలగించి తమకు జలజీవన్ మిషన్ కింద ఉచితంగా కనెక్షన్లు ఇవ్వాలని కోరుతున్నారు. అయితే పాలకవర్గం నుంచి దీనిపై స్పష్టమైన వివరణ మాత్రం రావడం లేదు.

తీర్మానంలో మా పేర్లు ఎలా వచ్చాయో తెలియదు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు గ్రామ వర్క్స్ కమిటీ తీర్మానంలో జల్జీవన్ మిషన్ పథకం కింద తమ సామాజిక వర్గానికి చెందిన వారి పేర్లు ఎలా వచ్చాయో తమకు తెలియదని దానిపై విచారణ జరిపించాలని పలువురు గ్రామస్తులు సోమవారం సర్పంచ్ దేవరకొండ జయమ్మకు అర్జీ అందజేశారు. తాము నివసిస్తున్న ప్రాంతంలో జల్ జీవన్ పథకం కింద కొత్త కొళాయి కనెక్షన్లు తమ గృహాలకు మంజూరు చేయటం జరిగిందని పత్రికల్లో కథనాలు రావడం జరిగిందన్నారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ వర్క్స్ కమిటీ తీర్మానం చేసిన ఆ 53 పేర్లలో తమ సామాజిక వర్గానికి చెందిన వారి పేర్లు ఎక్కువగా ఉండటం విస్మయానికి గురిచేస్తుందన్నారు. ఆ తీర్మానంలో తమ పేర్లు ఎలా వచ్చాయో ఇప్పటికీ తమకు అర్థం కావటం లేదన్నారు. తాము గతంలో గ్రామపంచాయతీకి ఒక్కో కొళాయికి 3500 చెల్లించి కనెక్షన్లు తీసుకోవడం జరిగిందన్నారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన వివాదాస్పద 53 పేర్లలో తమ పేర్లు ఉండటం ఏంటని సర్పంచ్ జయమ్మ పంచాయతీ అధికారులను నిలదీశారు. ఒకే

కులంలో సుమారుగా 40 కలెక్షన్లు ఉండటం అది అవమానంగా ఉందని అని ఆవేదన వ్యక్తం చేశారు. కొంత మంది 20 సంవత్సరం క్రితమే కుళాయిలు ఉన్నాయి అని అన్నారు. జరిగిన తప్పిదంపై విచారణ చేపట్టి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జల్ జీవన్ మిషన్ పథకం తమకు ఎలాంటి కొత్త కొళాయి కనెక్షన్లు ఇవ్వలేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో వార్డు నంబర్ మల్లేపూల్ల అంజమ్మ, మాదాసు శ్రీనివాసరావు, మాదాసు సుబ్రహ్మణ్యం, కందుల బాలాజీ, కట్రాగడ్డ చంద్రబాబు, మాదాసు సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం

విశాలాంధ్ర-తాళ్లూరు : ఆరోగ్య పరిరక్షణకు పౌష్టికాహారం ఎంతో ఉపయోగపడుతుందని తహసిల్దార్ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులోని ఐసిడిఎస్ సెక్టార్ కార్యాలయంలో సోమవారం పౌష్టికాహార వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు .సిడిపిఓ జి భారతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తహసీల్దార్ ప్రసాద్ మాట్లాడుతూ పౌష్టికాహారం తీసుకోవడం గర్భిణీ స్త్రీలకు అత్యంత అవసరమని ఆయన అన్నారు. పుష్టికరమైన ఆహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యం వంతునిగా పుట్టి తన భవిష్యత్తు జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని మండల విద్యాశాఖ అధికారి జి సుబ్బయ్య అన్నారు. గర్భిణీ స్త్రీలు, పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారంలో చిరుధాన్యాలు

ఉండేటట్లు చూసుకోవాలని, ఇది ఆరోగ్య రక్షణకు ఎంతో ఉపయోగపడుతుందని మండల వ్యవసాయ అధికారి బి ప్రసాద్ రావు అన్నారు. గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 ఎల్ సుధాకర్ రావు, మండల పరిషత్ కార్యాలయ ఎస్ఓ శ్రీనివాసరావు, ఏపీఎం, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

మా భూములకు పట్టాలు ఇవ్వండి : దళితుల ధర్నా

విశాలాంధ్ర-తర్లుపాడు :

సుదీర్ఘకాలం నుండి సాగులో ఉన్న మా భూములకు పట్టాలు మంజూరు చేయాలంటూ రైతు సంఘం జిల్లాకార్యదర్శి దగ్గు పాటి సోమయ్య ఆధ్వర్యంలో దళితులు మండల రెవెన్యూ తాహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా నాయకుడు డి సోమయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ మండలంలోని తాడి వారి పల్లి గ్రామంలో 250 దళిత కుటుంబాలు ఉన్నాయని, అందులో 56 కుటుంబాల వారు సుమారు 70 సంవత్సరాలు నుండి సర్వే నెంబర్ 170, 171, 172, 173లలోని 93 ఎకరాల భూమిలో సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారన్నారు. ఇదే స్థాయిలో వీరందరూ గతంలో కూడా అనేకసార్లు సంబంధిత అధికారుల వద్ద వారి గోడు ను వినిపించుకున్న ఆదికాం నుండి ఎలాంటి ఫలితం లేకపోవడం గమనార్హం అన్నారు. 2020 సంవత్సరం జనవరి,ఫిబ్రవరి నెలలో అనేక రకాలుగా సంబంధిత అధికారులు వారిపై సమగ్రమైన పరిశీలన జరిపిన నేటికీ వారికి ఎలాంటి పట్టాలు మంజూరు చేయకపోవడంతో ఆవేదన చెందుతున్నారన్నారు. వారికి ఆ భూమి తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని అదే భూమిలో పంటలు సాగు చేసుకుని బతుకుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వారి న్యాయమైన సమస్యపై సమగ్రమైన విచారణ జరిపి అందులో సాగులో లేని అనర్హులకు ఇచ్చిన పట్టాలను రద్దు పరచి అర్హులైనవారికి ప్రభుత్వం పట్టాలువెంటనే మంజూరు చేసి వారిని అన్ని విధాల ఆదు కోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దానియేలు, కే ఏసేబు, కే సామేలు, కె లక్ష్మయ్య, పేతురు, మరియమ్మ, చిన్న పోలయ్య, విమలమ్మ, ప్రభాకర్, ప్రకాశం, వినయ్, విమల్,కొండయ్య, సాల్మన్, జేమ్స్, సాల్మన్రాజు, కిట్టు,తదితరులు పాల్గొని మండల రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ ఎస్కే ఖలీల్ కు వినతి పత్రాన్ని అందజేశారు.

బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలోని నేరేడుపల్లి జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం కనిగిరి మండల న్యాయసేవ అధికారసంస్థ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ బాలల హక్కులైన జీవించే రక్షణ అభివృద్ధి చెందే హక్కుల భాగస్వామి హక్కుల గురించి వివరించారు. బాలకార్మికుల దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహాల నిషేధ నియమాలు 20023 అవగాహన కలిగిస్తూ బాల్య వివాహాలు జరిపినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. బాల్యవాహాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే టోల్ ఫ్రీ నెంబర్112 కు సమాచారం అందించాలని తెలిపారు. విద్యా హక్కు చట్టం ఫోక్సో చట్టంపై అవగాహన కలిగించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు బి అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు న్యాయ సేవాధికార సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం

విశాలాంధ్ర-కంభం : కంభం మండలం ఎల్. కోట గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో సోమవారం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ.ఓ.పీ.ఆర్డి బి.విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ షేక్.మహబూబ్ బాషపంచాయతీ కార్యదర్శి షేక్. షఫీ,ఎం. ల్.హెచ్.పి నిరంజన్,ఏ న్ ఎం సయ్యద్. రాహెల్ కుమారి, సాక్షర భారత్ హెల్త్ కన్వీనర్ సయ్యద్. జొహరుల్లా, ఆశా కార్యకర్త, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉద్య ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గుమ్మ యెల్లేషుకు సన్మానం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : ఉద్య ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు గుమ్మా ఎల్లేష్ యాదవ్ సోమవారం యాదాద్రి భువనగిరి లక్ష్మి నర్సింహా స్వామి ధర్శణమూకు వెళ్లిన సందర్భంగా ఉన్న నాయకులు సన్మానం నిర్వహించడం జరిగింది. ఆలాగే భువనగిరిలో నక్కల చిరంజీవి టచ్ మొబైల్ షోరూమ్ ఓపెనింగ్ సందర్భంగా వారికీ నక్కల చిరంజీవి శాలువాతో సన్మనం, భువనగిరి జడ్పిటిసి మరియు ఎంపీపీ, భువనగిరి నరాల వెంకట నిర్మలతో, ఇంక భువనగిరి నాయకులు, వెంకటేష్ యాదవ్‌లు దోర్నాల ఎంపీపీ భర్త గుమ్మ పద్మజ యెల్లేషును శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి నాయకులు పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కృష్ణం శెట్టిపల్లెలో 8వ తరగతి చదువు తున్న విద్యార్థులకు నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు అవసరమైన స్టడీ మెటీరియల్స్‌ను పాఠశాల ఉపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డికి సోమవారం డాక్టర్ మొగ్రి పిచ్చయ్య అందజేశారు. పిచ్చయ్య మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకోని, వివిధ రకాల పోటీ పరీక్షలు వ్రాసి తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. మెటీరియల్స్‌ను తన సొంత నిధుల నుండి ఖర్చు చేసి పంపిణీ చేస్తున్నట్టు ఆయన తెలిపారు. మెటీరియల్స్ పంపిణీ అందజేసిన డాక్టర్ మొగ్రి పిచ్చయ్యను పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు మంజు రేఖ అభినందించారు.

జగన్‌రెడ్డి పాలనకు పతనం మొదలు

- ముత్తుముల అశోక్ రెడ్డి
- గిద్దలూరులో 13వ రోజు రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-గిద్దలూరు : రాష్ట్రంలో అరాచక పాలన చేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వానికి పతనం మొదలైందని గిద్దలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ సోమవారం గిద్దలూరులో 13వ రోజు రిలే నిరాహార దీక్షలలో నియోజకవర్గంలోని టీడీపీ యువత పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికీ సంఘీభావం తెలుపుతూ అశోక్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేసే అన్యాయాలను ప్రశ్నించే వారి పై అక్రమ కేసులు పెట్టటమే పనిగా పెట్టుకున్న వైసీపీ పెద్దలు ప్రజా సమస్యలను రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి కేవలం రాష్ట్ర సంపదను దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారని జగన్ రెడ్డి చంద్రబాబు పై చేస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలను వైసీపీ సొంత పార్టీ నేతలే చీదరించుకుంటున్నారని, చంద్రబాబు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తూ గిద్దలూరులో ఆదివారం జడ్పీటీసీ,పలువురు సర్పంచ్ లు,ఎంపీటీసీ, మాజీ సర్పంచులు వైసిపి కార్యకర్తలు వైసీపీని వీడి టీడీపీలో చేరి బాబుకు తమ మద్దతు తెలుపటమే జగన్ రెడ్డి నిరంకుశ పాలనకు నిదర్శనమని,రాబోవు ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వం గల్లంతు అవ్వటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మార్తాల సుబ్బారెడ్డి, జడ్పిటిసి సభ్యులు బుడతా మధుసూదన్ యాదవ్,రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్,పార్లమెంటు నాయకులు కేతం శ్రీను,షేక్ మహబూబ్ బాషా, గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి,రాచర్ల మండల అధ్యక్షుడు కటికే యోగానంద్,కుసుమాల మహానంది యాదవ్,నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు షేక్ అహ్మద్ బాషా,అర్ధవీడు మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్,సీనియర్ నాయకులు రాయప్రోలు సుబ్బరాయ శర్మ, ఎంపీటీసీ సభ్యులు పూనూరు భూపాల్‌రెడ్డి, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బూనబోయిన చంద్రశేఖర్ యాదవ్, షేక్ తాహీర్ బాషా,మారెడ్డి రంగారెడ్డి, ఆసుపల్లె శ్రీనివాసరెడ్డి, దూదేకుల నాయబ్ ఖాజా, షేక్ గౌస్ బాషా, కంచర్ల కిరణ్ గౌడ్, దూదేకుల సయ్యద్మియా,పాలకొలను మహేశ్వర రెడ్డి,చిన్న మరియు టీడీపీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

చింతతోపు, ఎస్టీలకు కొళాయి కనెక్షన్లు అందివ్వాలి

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : ఉప్పుగుండూరు గ్రామంలోని దిన్నెమీదనున్న చింతతోపు ఎస్టీ కాలనీ వాసులకు జల్ జీవన్ మిషన్ పథకం కింద ఉచితంగా కొళాయి కనెక్షన్లు అందివ్వాలని కోరుతూ సోమవారం సిపిఎం మండల నాయకులు కాలనీ మహిళలతో కలిసి సర్పంచ్ దేవరకొండ జయమ్మకు వినతిపత్రం అందజేశారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఇటీవల ఉప్పుగుండూరు గ్రామంలో 55 లక్షలతో జల్ జీవన్ మిషన్ పథకం పనులు చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని దిన్నెమీద చింత తోపు ఎస్టిలకు ఒక్క కొళాయి కనెక్షన్ కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఆ కాలనీ వాసులు తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. తక్షణమే స్పందించి వారికి జల్ జీవన్ మిషన్ పథకం కింద ఉచిత కొళాయి కనెక్షన్లు ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు తూబాటి శ్రీకాంత్, బసవ పున్నయ్య కాలనీవాసులు ఉన్నారు.

అంగన్వాడీలను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గం

టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని టీఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గోగినేని రామారావు ధ్వజమెత్తారు. విజయవాడలో అంగన్వాడీలను అక్రమంగా అరెస్టు చేయడాన్ని గోగినేని తీవ్రంగా ఖండించారు. అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తామని ఎన్నికల ముందు బూటకపు హామీ ఇచ్చిన జగన్ ఇచ్చిన హామీలను విస్మరించారని గోగినేని విమర్శించారు. మహిళలని కూడా చూడకుండా విచక్షంగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడాని దుర్మార్గమని గోగినేని పేర్కొన్నారు. ఉద్యోగులు, కార్మికులు ప్రతిపక్షాల గొంతు నొక్కడమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ నిరంకుశ వైఖరి అని రాష్ట్ర గోగినేని విమర్శించారు. ఇదేనా జగన్ ప్రభుత్వం అక్కచెల్లెమ్మలకు ఇచ్చే కానుక అని గోగినేని సూటిగా ప్రశ్నించారు. తక్షణమే అరెస్ట్ చేసిన అంగన్వాడి వర్కర్లం దర్నీ విడుదల చేయాలని గోగినేని రామారావు డిమాండ్ చేశారు.

ప్రధానోపాధ్యాయుల సమావేశం

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని తూర్పు గంగవరం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు సోమవారం ఉన్నత, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నోడల్ టీచర్లకు ఓరియంటేషన్ ప్రోగ్రాం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి జి సుబ్బయ్య, మండల విద్యాశాఖ అధికారి 2 ఎల్ సుధాకర్ రావు తదితరులు మాట్లాడుతూ ఈ ఓరియం టేషన్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా ప్రధానోపాధ్యాయులకు నోడల్ టీచర్స్ కు బైజూస్, స్మార్ట్ టీవీ, ఐఎఫ్ పి.ప్యానెల్ అంశాలలో శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలకు రిసోర్స్ పర్సన్‌గా ఖాజావలి, నరసింహారావులు వ్యవహరించి వీటిపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వివిధ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యులు, ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, నోడల్ టీచర్స్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన

- మాజీ ఎమ్మెల్యేనారపుశెట్టి

విశాలాంధ్ర-దర్శి : రాష్ట్రంలో ప్రతి పక్ష లను, నాయకులు, కార్యకర్తలు పై తప్పుడు కేసులు బనాయించి ఎమర్జెన్సీ పాలనను తలపించేలా జగన్ మోహన్ రెడ్డి పాలి పాలన చేస్తున్నాడని మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ దర్శిలో 12వ రోజు రిలే నిరాహార దీక్షలు చేశారు. దీక్షలు ను మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ దీక్షలలో నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, పట్టణ పార్టీ అధ్యక్షులు యాదగిరి వాసు, పార్లమెంట్ కార్యదర్శి సంగా తిరుపతి రావు, తెలుగు మహిళా అధికార ప్రతినిధి శోభారాణి, వైస్ చైర్మన్ తల్లారి కోటయ్య, క్లస్టర్ ఇంచార్జి నారపుశెట్టి మధు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పలు షాపులను ప్రారంభించిన ఎంపీటీసీ అరుణ్ కుమార్ యాదవ్

విశాలాంధ్ర-కొమరోలు : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన అన్నా ఫాస్ట్ ఫుడ్ సెంటర్,సెల్ ఫోన్ సెంటర్ ను సోమవారం తాటిచెర్ల ఎంపీటీసీ కామూరి శ్రీనివాసరెడ్డి,వైసీపీ నాయకులు అరుణ్ కుమార్ యాదవ్‌లు లాంఛనంగా ప్రారంభించారు. ఇదే కాంప్లెక్‌లో కూల్ డ్రింక్ షాప్, కంప్యూటర్ సెంటర్ నుకూడా ప్రారంభించారు. ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈ సెంటర్లన్నీ దిన, దినాభివృద్ధి చెంది మంచి పేరు తెచ్చుకోవాలని అభిలషించారు. అరుణ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ వ్యాపార సెంటర్‌లు మూడు పూవులు ఆరు కాయాలుగా వర్ధిల్లాలని అభిలాషించారు. కార్యక్రమంలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ యజమాని మహేశ్వరి,సెల్ ఫోన్ సెంటర్ యజమాని షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.